Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
10-2-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 88

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# దక్షిణాది రాష్ట్రాలు ఏకమై పోరాడాలి: సీఎం రేవంత్

దక్షిణాది రాష్ట్రాలు ఏకమై పోరాడాలి: సీఎం రేవంత్

ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ

కేజ్రీవాల్ హరియాణాలో కాంగ్రెస్‌ను దెబ్బతీశారు.

ఇది ఆయనకు ఢిల్లీ ఎన్నికల్లో ప్రతికూలమైంది.

మాతృభూమి ఇంటర్నేషనల్

ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: రాజ్యాంగం ప్రసాదించిన గ్యారంటీలు, హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ వివక్షాపూరిత వైఖరికి నిరసనగా దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడుకునేందుకు కలసి పోరాడాలన్నారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆదివారం జరిగిన 'మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్'సదస్సులో 'తెలంగాణ రైజింగ్, దక్షిణాది రాష్ట్రాలెందుకు కలసి పనిచేయాల'నే అంశాలపై ప్రసంగించారు. "ఉత్తురాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ కారణంగా మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నందుకు కేంద్ర పెద్దలు దక్షిణాదిని శిక్షిస్తున్నారా? కేంద్రం అన్ని రాష్ట్రాలకు సమాన తోడ్పాటు ఇవ్వడం లేదు. ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలపై వివక్ష చూపుతోంది.."అని రేవంత్ ఆరోపించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను జనాభా ప్రాతిపదికన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని పేర్కొన్నారు.

తెలంగాణ రైజింగ్ అనేది నినాదం మాత్రమే కాదుని, అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని రేవంత్ చెప్పారు. తెలంగాణను దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలపాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. దాదాపు 200 బిలియన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ జీడీపీని 2035 సంవత్సరం నాటికి ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌ను న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, మూసీ పునరుజ్జీవం లాంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. దేశానికి డేటా సెంటర్, పంప్డ్ స్టోరేజీ హబ్‌గా తెలంగాణ నిలవబోతోందన్నారు. దేశంలోని నాలుగు దిక్కులకు అనుసంధానమై దక్షిణాది రాష్ట్రాలకు ముఖద్వారంగా ఉన్న తెలంగాణను దేశానికి లాజిస్టిక్ సెంటర్‌గా నిలపాలని ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. సదస్సులో భాగంగా మాతృభూమి ఎడిటర్ మనోజ్.కె.దాస్‌తో పాటు పలువురు సభికులు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానాలు ఇచ్చారు. ఆయా అంశాలు ఆయన మాటల్లోనే..

"ఎన్నికల్లో జాతీయ నేతలను రంగంలోకి దింపితేనే పెద్ద మొత్తంలో ఓట్లు వస్తాయి. 'రేవంత్‌రెడ్డికి ఓట్లేయండి' అని అడిగితే.. ఆయన రెడ్డి, అగ్రకులం అంటారు. బీసీలు, ఎస్సీలంటూ రకరకాల

(మిగతా 2వ పేజీలో)



## ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు స్పందన

ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలు పట్టించుకోలేదని వెల్లడి

ఓటేసిన పాపానికి ప్రజలను కాటేశారని విమర్శలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఉండవల్లిలోని నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ రోజు ఢిల్లీలో బీజేపీ గెలుపు, కేవలం ఢిల్లీ ప్రజల గెలుపు కాదని... ఇది దేశ ప్రజల గెలుపు కూడా అని అభివర్ణించారు. పీపుల్స్ ఫస్ట్ అనే మోడల్ మాత్రమే పని చేస్తుందని ఈ ఎన్నిక మరోసారి నిరూపించిందని అన్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని, ఇది చారిత్రాత్మకం అని వివరించారు. కొందరు నేతలు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇటువంటి కొందరు నేతల వల్ల రాజకీయ కాలుష్యం పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు..

రేపు సుప్రీం కోర్టులో విచారణ



## 60 లక్షల మందిని కాంగ్రెస్ ఏం చేసింది: బండి సంజయ్



## ఎన్నిసార్లు చెప్పినా మారరా?.. హైడ్రాను హెచ్చరించిన హైకోర్టు

హైదరాబాద్: 'ఎన్నిసార్లు చెప్పినా మీరు మారరా? అక్రమ నిర్మాణమని శుక్రవారం నోటీసులిచ్చి.. శనివారం హాజరుకు ఆదేశాలిచ్చి.. ఆదివారం కూల్చివేస్తారా? అంత తొందరేముంది? కూల్చి వేతలు చేపట్టే ముందు సహేతుక సమయం ఇవ్వాలి కదా?' అని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామంలోని తన ఆస్తుల కూల్చివేతను సవాల్ చేస్తూ సామ్రెడ్డి బాల్‌రెడ్డి హైకోర్టులో ఆదివారం హౌజ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. హైడ్రా నోటీసులు చట్టవిరుద్ధమని, వాటిని రద్దు చేస్తూ ఆదేశాలివ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్‌కు న్యాయమైన అవకాశం ఇవ్వకుండా తదుపరి చర్యలు తీసుకోవద్దని హైడ్రాను ఆదేశించారు. అవసరమైన పత్రాలు సమర్పించడానికి పిటిషనర్‌కు ఒక వారం సమయం ఇచ్చారు. ముఖ్యంగా సెలవు దినాల్లో కూల్చివేతలు చేపట్టవద్దని, కాదని చేపడితే కఠిన చర్యలు ఉంటాయని హైడ్రాను హెచ్చరించారు. ఒక్కరోజులో పత్రాలు సమర్పించటం ఎలా సాధ్యం?..: తన ఆస్తులకు సంబంధించిన పత్రాలు సమర్పించేందుకు హైడ్రా ఒక్క రోజే సమయం ఇచ్చిందని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. 'అక్రమ నిర్మాణమని శుక్రవారం అధికారులు నోటీసులు

(మిగతా 2వ పేజీలో)

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 31మంది మావోయిస్టుల మృతి



ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ నేషనల్ పార్క్ అడవుల్లో భద్రతా దళాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు జవాన్లు మృతి చెందారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. గాయపడిన జవాన్లను హెలికాప్టర్‌లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. మావోయిస్టులు, జవాన్లకు మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజాపూర్ జిల్లా కేంద్రంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. కాగా, మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. నెలరోజుల్లో 100 మందికిపైగా మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. మావోయిస్టుల ఏరివేత ప్రక్రియను భద్రతా బలగాలు ముమ్మరం చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, నారాయణ్‌పూర్, బస్తర్ సహా పలు మావోయిస్టులు హవా ఉన్న జిల్లాల్లో

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఖాయం

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధీమా

హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్పొరేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు కార్పొరేటర్లంతా పూర్తి సమయం కేటాయించాలని కిషన్ రెడ్డి కోరారు. వచ్చే ఏడాది జరిగే గ్రేటర్ ఎన్నికలకు.. ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కేంద్రం నుంచి వచ్చే పథకాలు, ప్రజలకు చేకూరే లబ్ధి, ప్రాజెక్టులు, నిధులను వివరించాలని కోరారు.జీహెచ్‌ఎంసీ మేయర్ పీఠం సాధిస్తే.. అనంతరం రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందనే సంకేతాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. స్టాండింగ్ కమిటీపై మరోమారు సమావేశమై నిర్ణయం తీసుకుందామని చెప్పారు. జీహెచ్‌ఎంసీ పాలకవర్గంపై అవిశ్వాస తీర్మానంపై బీఆర్‌ఎస్, ఎంఐఎంలు ఎలా వ్యవహరిస్తాయో చూసి.. దానికనుగుణంగా బీజేపీ వ్యూహం ఉంటుందని వెల్లడించారు. సమావేశంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు.. రేపు సుప్రీం కోర్టులో విచారణ



ఢిల్లీ: పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ సోమవారం సుప్రీం కోర్టులో విచారణకు రానుంది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఇంతకు ముందు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

### కేటీఆర్ రిట్ దాఖలు

ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కాలయాపన చేస్తున్నారంటూ కేటీఆర్ సుప్రీంకోర్టులో జనవరి 29వ తేదీన రిట్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోర్టును కోరారు. అయితే ఫిరాయింపులపై బీఆర్ఎ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ విచారణ నడుస్తోంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి 10వ తేదీన విచారణ చేస్తామని ద్విసభ్య ధర్మాసనం తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్,అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి , సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించిన సంగతి తెలిసిందే. వీళ్లపై అనర్హత వేటు వేయాలని కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు.

### మరో పిటిషన్‌లో..

ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సహా పలువురు స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ గవాయ్, అగస్టిన్ జార్జ్ మసీహ్లాతో కూడిన ధర్మాసనం ఆ పిటిషన్‌ను శుక్రవారం(జనవరి 31న) విచారణ జరిపింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లోగా చర్యలు తీసుకోవాలని కిందటి ఏడాది మార్చి తెలంగాణ హైకోర్టు ఆదేశించిందని, అయితే కోర్టు ఆదేశాలను తెలంగాణ స్పీకర్ ధిక్కరించారని, కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదని పాడి కౌశిక్‌రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే.. సంబంధిత ఎమ్మెల్యేలకు ఇప్పటికే స్పీకర్ నోటీసులు జారీ చేశారని అసెంబ్లీ సెక్రటరీ, తెలంగాణ స్పీకర్ తరఫున సీనియర్ లాయర్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. ఫిరాయింపుల వ్యవహారాల్లో స్పీకర్ తొందరపాటు నిర్ణయాలు సరికాదని గతంలో సుప్రీం కోర్టు చెప్పడాన్ని ఆయన బెంచ్ ముందు ప్రస్తావించారు. కాబట్టి, స్పీకర్ నిర్ణయానికి తగు సమయం కావాలని ఆయన కోరారు. అయితే.. ఇంకెంత కాలం ఎదురుచూస్తారని, మహారాష్ట్రలో లాగా ఎమ్మెల్యేల పదవికాలం అయ్యేదాకా ఎదురు చూస్తారా? అని సుప్రీం కోర్టు తెలంగాణ స్పీకర్‌పై అసహనం వ్యక్తం చేసింది. దీంతో స్పీకర్ అడిగి చెప్తానని లాయర్ రోహత్గి చెప్పడంతో విచారణను సుప్రీం కోర్టు వాయిదా వేసింది. రేపు (ఫిబ్రవరి 10న) కౌశిక్ రెడ్డి ఎస్ఎల్‌పీ, కేటీఆర్ రిట్ పిటిషన్‌లను కలిపి సుప్రీం కోర్టు విచారణ జరపనుంది.

# దక్షిణాది రాష్ట్రాలు ఏకమై పోరాడాలి: సీఎం రేవంత్

విభేదాలు సృష్టిస్తారు. జాతీయ నాయకత్వం పేరు చెప్పి ఓట్లు అడిగితే ఈ భావనలు రావు. అందుకే సర్పంచ్ ఎన్నికల్లో అయినా బీజేపీ నరేంద్ర మోదీని చూపించే ఓట్లు అడుగుతుంది. గ్రామ సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు, మోదీకి ఏం సంబంధం? కాంగ్రెస్ ఆ లింకు మిస్సవుతోందనేది నా పరిశీలన. పార్టీ కూడా ఆ దిశగా ఆలోచించాలి. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి. దక్షిణాది ప్రజలు ఏవిధంగానైనా పోరాడేందుకు ఏకం కావాలి. తప్పనిసరైతే ఈ విషయంలో నేను చొరవ తీసుకుంటా. కేజ్రీవాల్ హరియాణాలో కాంగ్రెస్‌ను దెబ్బతీశారు. ఇది ఆయనకు ఢిల్లీ ఎన్నికల్లో ప్రతికూలమైంది. అంతిమంగా బీజేపీ లాభపడింది. ఈ విషయంలో ఇండియా కూటమి ఆలోచించాలి. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేపడితే బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో గెలిచే సీట్లతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చు. అప్పుడు దక్షిణాది రాష్ట్రాల అవసరమే ఉండదు. ఇది ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది. నియోజకవర్గాలను పెంచాల్సి వస్తే ప్రస్తుతమున్న సీట్ల ప్రకారమే.. ప్రతి రాష్ట్రంలోనూ 50శాతం సీట్లు పెంచాలని ప్రధాని మోదీని కోరాను. ఒక దేశం%-%ఒక ఎన్నికను మేం అంగీకరించబోం. జాతీయ స్థాయి ఎన్నికలు వేరు, రాష్ట్రాల ఎన్నికలు వేరు. రాష్ట్రాల ప్రాథమిక హక్కులను హరించలేరు. రాష్ట్రాలన్నింటినీ మోదీ తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని అనుకుంటున్నారు. రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చాలనుకుంటున్నారు. కేంద్ర జాబితా, రాష్ట్రాల జాబితా, ఉమ్మడి జాబితా అని రాజ్యాంగం నిర్ణయించింది. కానీ మోదీ మాత్రం అంతా కేంద్రం చేతుల్లోనే ఉండాలంటున్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు దీన్ని పూర్తిగా పసిగట్టడం లేదు. మేధావులు దీనిపై ఆలోచన చేయాలి. ఒక దేశం ఒక ఎన్నిక వంటి అంశాల్లో ప్రజా ఉద్యమం అవసరం. కేరళ ప్రభుత్వం కేవలం సంక్షేమంపై పనిచేస్తోందే తప్ప అభివృద్ధి, పెట్టుబడులపై దృష్టి సారించడం లేదు. కేరళకు అనేక అవకాశాలున్నాయి. పర్యాటకం, ఎనర్జీ, పెట్టుబడులపై పాలసీలు రూపొందించుకోవాలి. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ సరైన గౌరవం ఇవ్వలేదనేది బీజేపీ, నరేంద్ర మోదీ వాట్సాప్ యూనివర్సిటీ సృష్టించిన భావన మాత్రమే. ఆ వర్సిటీ అనేక అపోహలను సృష్టిస్తోంది.

# 60 లక్షల మందిని కాంగ్రెస్ ఏం చేసింది: బండి సంజయ్

నల్గొండజిల్లా:తెలంగాణలో జరిగే మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారు. ఆదివారం(ఫిబ్రవరి9) నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీ అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. 'దేశంలో అధికార పార్టీకి అభ్యర్థులే కరువైంది తెలంగాణలో మాత్రమే. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే. రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరింది. కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీష్ రావు జైలుకి పోతారని అన్నారు ఏమైంది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు,ఫాంహౌస్ కేసులో జైలు అన్నారు ఏమైంది. ఈ ఫార్ములా కేసులో సుప్రీం కోర్టు చెప్పినా ఎందుకు విచారణ ఆగింది. నిరుద్యోగ భృతి నాలుగువేలు ఏమైంది. ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం 56 వేల అప్పు ఉంది. ఏడాదిలోపు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఏమైంది. తెలంగాణలో విద్యాశాఖ మంత్రే లేదు. స్కూళ్లలో చాక్‌పీసులు కొనుగోలుకు నిధులు లేవు. విద్యా వ్యవస్థ అంతా అర్బన్ నక్సల్స్ చేతిలోకి వెళ్లింది. మోదీ ప్రభుత్వం అంబేద్కర్,భగత్ సింగ్,ఆజాద్ వీర్ సావర్కార్‌ను తయారు చేయాలని అనుకుంటోంది. రేవంత్ సర్కార్ చంద్రపుల్లారెడ్డి లాంటి నక్సలైట్లను తయారు చేయాలనుకుంటోంది. 317 జీవోపై కొట్లాడి జైలుకు పోయింది మేమే. కులగణన పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం కాంగ్రెస్ చేసింది. కేసీఆర్ సకల జనులసర్వే చేయించి రిపోర్ట్‌ను సంకలో పెట్టుకున్నాడు.కేసీఆర్ సర్వేలో బీసీల శాతం 51 ఉంటే రేవంత్ సర్వేలో 46 శాతం వచ్చింది. కుల గణనే ఒక బోగస్.తెలంగాణలో ఓటర్లు 3.34 కోట్లు ఉంటే జనాభా 3.7 కోట్లు ఉండటం ఏంటి. తెలంగాణలో 4.3 కోట్లు జనాభా ఉండాల్సి ఉంది.మిగతా 60 లక్షల మందిని కాంగ్రెస్ హత్య చేసిందా? ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారు. జీహెచ్ఎంసీ ఎన్నికలలో ముప్పై మంది బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ముస్లింలు గెలిచారు.బీసీ సంఘాలు ఎటుపోయాయి. తెలంగాణలో హిందువులు అడుక్కోవాలా. రేవంత్ రెడ్డి గ్యాంగ్,ఓవైసీ కుటుంబం హిందువులను రాచిరంపాన పెడుతున్నారు' అని బండి సంజయ్ ఫైరయ్యారు.

# ఎన్నిసార్లు చెప్పినా మారరా?.. హైడ్రాను హెచ్చరించిన హైకోర్టు

జారీ చేశారు. వ్యక్తిగతంగా హాజరుకావాలని శనివారం సమయం ఇచ్చారు. ఆ వెంటనే ఆదివారం కూల్చివేత ప్రక్రియ చేపట్టారు. టైటిల్ లింక్ పత్రాలు, పట్టాదార్ పాస్‌బుక్, ఇతర అన్ని డాక్యుమెంట్లతో రావాలని ఆదేశించిన అధికారులు.. ఒక్క రోజే సమయం ఇచ్చారు. అధికారుల తీరు చట్టవిరుద్ధం. నోటీసులను నిలుపుదల చేస్తూ ఆదేశాలు ఇవ్వండి' అని కోరారు. దీంతో హైడ్రా తీరుపై అసహనం వ్యక్తంచేసిన ధర్మాసనం.. వారంలోగా అధికారులకు డాక్యుమెంట్లు అందజేయాలని ఆదేశించింది. వాటిని పరిశీలించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిస్తూ విచారణను వాయిదా వేసింది.


# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 31మంది మావోయిస్టుల మృతి

భద్రతా బలగాలు, పోలీసుల ఆపరేషన్లు వేగవంతం చేశాయి. భద్రతా బలగాలు.. నక్సల్స్ ఎదురుపడగానే కాల్పులు జరుపుతున్నాయి. వారి నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లలో భారీగా నక్సల్స్ మృతి చెందుతున్నారు. గత కొన్ని నెలలుగా పదుల సంఖ్యలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కాగా, ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులోని గరియాబంద్, నౌపాద జిల్లాల్లో భద్రతా బలగాలు, నక్సల్స్‌కు జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మందికిపైగా మావోయిస్టులు మరణించారు. ఈ ఘటనలో మరో మావోయిస్టు అగ్రనేత కూడా చనిపోయిన సంగతి తెలిసిందే.

# బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ 'చలో కామారెడ్డి': కేటీఆర్

## కాంగ్రెస్ 'కామారెడ్డి డిక్లరేషన్'ను గుర్తుచేసేందుకు సభ

## నేటి నుంచి క్షేత్రస్థాయిలో బీసీ చైతన్య సభలు



హైదరాబాద్: కులగణన పేరుతో బీసీులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బీఆర్ఎస్ ఆరోపించింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 'కాముారెడ్డి డిక్లరేషన్'లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అక్కడే 'చలో కామారెడ్డి' పేరిట భారీ సభ నిర్వహించాలని నిర్ణయించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అధ్యక్షతన ఆదివారం తెలంగాణ భవన్‌లో పార్టీ బీసీ నేతల సమావేశం జరిగింది. సుమారు 500 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని ప్రభుత్వం నెరవేర్చేలా ఒత్తిడి తెచ్చేందుకు త్వరలో చలో కామారెడ్డి సభను నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు వారం రోజులపాటు మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో సమావేశాలు, ప్రెస్‌మీట్లు నిర్వహించాలని తీర్మానించారు. ఈ నెలాఖరులో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఇటీవల ప్రకటించారు. ఆ సభకు అంతరాయం కలగకుండా చలో కామారెడ్డి సభ నిర్వహించాలని నిర్ణయించారు. కాగా, కేటీఆర్ సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని కోస్గిలో రైతుల సభలో పాల్గొననున్నారు.

### కులగణన నివేదిక ఒక చిత్తు కాగితం

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పుల తడక అని కేటీఆర్ విమర్శించారు. పార్టీ బీసీ నేతల సమావేశం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రీసర్వే చేసి కులాలవారీగా కచ్చితమైన లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీల జనాభాను 5.5 శాతం తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని విమర్శించారు. కులగణన నివేదిక చిత్తుకాగితంతో సమానమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, ఇండ్ల కేటాయింపులు, ఆరు గ్యారంటీల్లో తమ వాటా తగ్గుతుందేమోనని ఎంబీసీలు, బీసీలు భయపడుతున్నారని కేటీఆర్ అన్నారు. 'కాంగ్రెస్ ఎమ్మెల్సీయే కులగణన సర్వేను చిత్తు కాగితంతో సమానమని తగులబెట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తారని భావించాం. బిల్లు తేలేదు కానీ.. సొల్లు మాత్రం చెప్పారు' అని కేటీఆర్ మండిపడ్డారు.

### బీసీలకు న్యాయం చేసింది బీఆర్ఎస్ మాత్రమే

రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసింది బీఆర్ఎస్ మాత్రమేనని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు 50 శాతానికి పైగా టికెట్లు ఇచ్చామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో 34 సీట్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, 19 సీట్లు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై సోమవారం నుంచి నియోజకవర్గాలు, మండలాలు, జిల్లా కేంద్రాల వారీగా ప్రజలను చైతన్యం చేస్తామని ప్రకటించారు. బీసీలకు న్యాయం చేయడానికి రాజ్యాంగ సవరణ ఎందుకు చేయటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు.



# మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రాల్లో రత్నాల భూమిగా, సిట్జర్లాండ్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన మణిపూర్? రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మణిపూర్ సీఎం ఎన్ బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు బీరెన్ సింగ్ సమర్పించారు. మణిపూర్ అల్లల్లు. రెండు జాతుల మధ్య రేగిన వైరం. ఎంతటి హింసకు దారి తీసిందో అంతా చూశాం. ఇప్పటికీ ఇదే విషయంలో మణిపూర్ రగులుతూనే ఉంది. ఈ హింసకు మూల కారణమైన కుకీ, మైతేయ్ తెగల మధ్య వైరం ఇప్పుడు యావత్ ప్రపంచం దృష్టి నిలిపేలా చేసింది. అయితే, ఈ అల్లర్ల వెనుక సీఎం బీరేన్ సింగ్ ఉన్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ తరుణంలో ఇటీవల బీరేన్ సింగ్.. హెూంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. భేటీ అనంతరం, కొద్ది సేపటి క్రితం బీరేన్ సింగ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనా చేశారు.

# కోళ్లకు అంతు చిక్కని వైరస్.. రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్!



హైదరాబాద్ : ముక్క ముట్టందే ముద్ద దిగడం లేదా? అయితే తస్మాత్ జాగ్రత్త. అంతుచిక్కని వైరస్‌తో కోళ్లు గుడ్లు తేలేస్తున్నాయి. ఇటీవల మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లో కోళ్లకు అంతు చిక్కని వైరస్ ప్రభలింది. ఫలితంగా వేలాది కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ తరుణంలో కేంద్రం అప్రమత్తమైంది. కోళ్లకు సోకుతున్న అంతుచిక్కిన వైరస్ పట్ల అప్రత్తంగా ఉండాలని రాష్ట్రాల్ని అలెర్ట్ చేసింది. ఈ తరుణంలో కేంద్రం ఆదేశాలతో తెలంగాణ పశు సంవర్ధక శాఖ అప్రమత్తమైంది. పశు సంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి గోష్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అనారోగ్యంతో వైరస్ సోకిన కోళ్ళను దూరంగా పూడ్చిపెట్టలని సూచించింది. వైరస్ సోకిన కోళ్ళ తరలింపులో కనీస జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. మరోవైపు, కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంప్ గ్రామంలో ఆదివారం అంతుచిక్కని వ్యాధితో వేలాది కోళ్లు మృతి చెందాయి. ఇప్పటికే తిర్మలాపూర్, బీర్కూర్ మండలంలోని చించోలి, కిస్టాపూర్ ఫారాల్లో 6వేలకు పైగా బాయిలర్ కోళ్లు మృతి చెందడంపై నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ భేటీ

డిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ సమావేశమయ్యారు. దీనికి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిషి సహా గెలిచిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆప్ ఓటమికి సంబంధించిన కారణాలపై సుదీర్ఘంగా విశ్లేషించారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కూడా పార్టీ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ చర్చించారు. అయితే ప్రతిపక్ష నేతగా ఎవరు అనే అంశంపై ఎటువంటి చర్చ జరగలేదని భేటీ తర్వాత మీడియాకు స్పష్టం చేశారు అతిషి. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగలేదని అతిషి విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎక్కడ చూసినా అవినీతే కనిపించిందని ఆమె మండిపడ్డారు. బహిరంగంగా ఓటర్లకు డబ్బులు పంచడమే కాకుండా , మద్యాన్ని కూడా ఏరులై పారించారన్నారు. దీనికి ఢిల్లీ పోలీసులే సాక్ష్యమన్నారు అతిషి. పోలీసుల సాక్షిగానే బీజేపీ అక్రమాలకు పాల్పడిందన్నారు. ఇందులో పోలీసులదే ప్రధాన పాత్ర అయితే ఇంకెవరికి చెప్పుకుంటామని మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తప్పు చేసిన వాళ్లు పోలీసులే అయితే ఇక జైల్లో ఎవరిని పెడతారన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారని ఆమె దుయ్యబట్టారు. కాగా, నిన్న(శనివారం) వెలువరించిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 48 సీట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటే, ఆప్ 22 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. రెండు పర్యాయాలుగా ఢిల్లీ పీఠాన్ని సాధిస్తూ వస్తున్న ఆప్.. ఈసారి ఎన్నికల్లో ఘోర పరా భవం ఎదురైంది.ఆప్ నుంచి పోటీ చేసిన కీలక నేతల్లో అతిషి మినహా మిగతా వారు ఓటమి చెందారు. కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలు సైతం ఈ ఎన్నికల్లో ఓటమి చెందడం ఆ పార్టీకి గట్టి ఎదురుబెబ్బ తగిలినట్లయ్యింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 23 సంవత్సరాల తరువాత కలుసుకున్న పాఠశాల విద్యార్థులు





**పెద్ద కొడప్గల్ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పెద్దకొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు.పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.నాటి ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ప్రారంభించారు.పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....చిన్న నాటి చిలిపి చేష్టలను గుర్తుచేసుకున్నారు.అందరి యోగ క్షేమాలు తెలుసుకున్నారు.క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు కలుసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు గుండె రావు,చంద్రశేఖర్, హరిత, శ్రీనివాస్, ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు సలీం, శ్రీహరి,హన్మప్ప (ఉపద్యాయులు), మోగులయ్య,అంబయ్య,పండరి,శంకర్ గౌడ్,రాజు,సాయిలు,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కాళశాలలో ఎస్డిఎల్సిఈ ఆధ్యాన కేంద్రం కొనసాగించుట గురించి అర్జి

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు ఫిబ్రవరి 10 న్యూస్ :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఎస్డిఎల్సీఈ అధ్యయన కేంద్రాన్ని పాత పద్ధతిలగానే కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వార మిమ్మల్ని కోరుతున్నాము. గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎల్సిఈ అధ్యాయ కేంద్రం గత 26 సంవత్సరాల పై బడి నుండి విజయవంతంగా నడుస్తున్నదని, యూజీసీ నిర్ణయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 21 సెంటర్ల లో పని చేస్తున్న దాదాపు 50 కౌన్సిలర్లు సిబ్బంది ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయన్నారు. కావున యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన నిబంధనలలో భాగంగా యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలల్లో రెగ్యులర్ డిస్టెన్స్ కోర్సులు నిర్వహించాలని ఈ మధ్యకాలంలో ఒక జీఓ తీసుకువచ్చారని, ఈ జీఓతో ఉన్నత విద్య అభ్యసించాలనే కల పేద విద్యార్థులకు అందని ద్రాక్షలాగ మారింది. గతంలో కాకతీయ యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ పరిధిలో ఉండేవి, కరీంనగర్ జిల్లాకు శాతవాహన యూనివర్సిటీ వచ్చినప్పటికీ డిస్టెన్స్ కోర్సులు మాత్రం కేయూ పరిధిలోనివి నడుస్తున్నాయి.శాతవాహన యూనివర్సిటీలో డిస్టెన్స్ కోర్సులు ఇంకా ప్రారంభం రాలేదు. యూజీసీ నిర్ణయంతో కరీంనగర్ జిల్లాలోని పలు అధ్యయన కేంద్రాలలో డిగ్రీ, పీజీ, కోర్సుల్లో ప్రథమ సంవత్సరం . అడ్మిషన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని మీ దృష్టికి తీసుకరావడం జరుగుతుంది. మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరుపొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నాలుగు లక్షలకు పైగా జనాభా ఉంది. వివిధ కారణాలతో చదువు ఆపేసిన విద్యార్థులకు, నిరుద్యోగులకు, పేద బడుగు బలహీన విద్యార్థులకు కేయూ దూర విద్య అధ్యయన కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతున్నది. సుమారు గత ఇరవై ఆరు సంవత్సరాల కాలం నుండి గోదావరిఖని డిగ్రీ కళాశాలలో కేయూ దూర విద్య అధ్యయన కేంద్రం నడుస్తున్నదిని, ఎంతో మంది విద్యార్థులు ఈ అధ్యయన కేంద్రంలో డిగ్రీలు పూర్తి చేసి జీవితంలో ఉన్నత స్థాయిలో, ఒక ఉన్నత స్థితిలో స్థిరపడ్డారు. ముఖ్యంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం అని సింగరేణి బొగ్గు బావులు, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన అనేక మంది ఉద్యోగులు ఈ అధ్యయన కేంద్రంలోనే చదిని ప్రమోషన్లు పొందారు.ప్రస్తుతం స్థానిక పాలకులు, ప్రజాప్రతినిధులు, మరియు మాజీ ప్రజాప్రతినిధులు కూడా ఇక్కడి స్టడీ సెంటర్లో విద్యనభ్యసించారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న స్టడీ సెంటర్లలో విద్యను అభ్యసించాలి అంటే చాలా దూరం వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దాదాపు 40 నుండి 70 కిలోమీటర్ల దూరంలో కేయూ పరిధిలో నడుస్తున్న మూడు జిల్లాల్లో దూరవిద్య అధ్యయన కేంద్రాలు ఉన్నాయి, కావున విద్యార్థులను, నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లోనే పాత పద్ధతిలాగానే ఎస్డిఎల్సిఈ స్టడీ సెంటర్ ను యాదవీధిగా కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన మీ ద్వారా కోరుతున్నాము.




# కాంగ్రెస్ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకువెళ్లాలి: బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

**చౌటుప్పల్ ఫిబ్రవరి 09, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్ని గ్రామాలలో ప్రతి గడపగడపకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీసుకెళ్లాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మండల కేంద్రం ఎనగంటి తండా గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో.. కరంటోతూ రాజు నాయక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎనగంటి తండా స్థానిక ఎన్నికల ఇన్చార్జ్లు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని గ్రామంలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారానికి సంబంధించిన వివిధ అంశాలపై పార్టీ నాయకులతో చర్చించారు. అనంతరం బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. త్వరలో స్థానిక ఎన్నికలు









రాబోతున్నందువలన కార్యకర్తలు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పలు సూచనలను, మార్గదర్శకాలను చేశారు. జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్ప వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ లచ్చు నాయక్, శంకర్ నాయక్, నీలు నాయక్, హాము నాయక్, నాను నాయక్, రఘు నాయక్, గుణామ సక్కు నాయక్, రాము నాయక్, గ్రామ ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మాజీ మేయర్ నీల గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన చిట్ల దివాకర్

**నిజాంపేట్, క్రైమ్ మిర్రర్:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ నీలా గోపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ ఆదివారం వారి స్వగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ నాయకులు బొట్ల తిరుపతి, దార్కోల్ శ్రీనివాసరావు, శరత్ రెడ్డి, సందీప్, గణపతి రావు, వేముల శ్రీనివాస్, విజయ భాస్కర్ రెడ్డి, మెరుగు రమేష్, సాయి సుబ్బారావు, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజంసాగర్ ప్రధాన కాలువలో వ్యక్తి గల్లంతు

**నిజాంసాగర్ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధానకాలువలో పడి వ్యక్తి గల్లంతైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది.నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం....ఎల్లారెడ్డి మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన కర్రె విట్టల్ (40)అనే వ్యక్తి మిషన్ భగీరథలో అవుట్ సైడ్ కింద విధులు నిర్వహిస్తుంటాడు.కాగా మహమ్మద్ నగర్ సమీపంలోని నిజాంసాగర్ ప్రధాన కాలువలో చేప కనపడటంతో,పట్టుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు అందులోనే పడిపోయాడు.నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో గల్లంతయ్యాడు.పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి నీటి పారుదలశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో,ప్రాజెక్టు నుంచి నీటి విడుదలను నిలిపివేశారు.అనంతరం కర్రె విఠల్ కోసం గాలింపు చర్యలు మొదలుపెట్టారు.ఇంతవరకు అతని ఆచూకీ దొరకలేదు.నిజాంసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# ప్రజా సమస్యలు తెలుసుకోని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం

### మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. ఆదివారం చిత్రపురి కాలనీలో ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ప్రభాకర్‌రెడ్డి చిత్రపురి కాలనీలో రో హౌసెస్‌కి వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ స్థానికుల అభిప్రాయ సేకరణ ప్రకారం రోడ్డులు, నీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, రిజర్వాయర్ అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్న పిల్లలకు కేటాయించిన టాట్‌లాట్ ఆటస్థలంలో రో హౌస్‌లు కట్టారని తెలిపరుస్తూ సోసైటీ బై లాస్ ప్రకారం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం చేయాలన్న వారు మాత్రమే ముందుకు రావాలని ఉదాహరణగా రోడ్డు వేయడానికి మున్సిపాలిటీ బడ్జెట్ కేటాయించినను వీరు అభ్యంతరం చెప్పినందు వలన రోడ్డుల దుస్థితి అలాగే కొనసాగుతుందన్నారు. అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, రమణమూర్తి, బాలాజీ, గుట్టమీది నరేందర్, మల్యాద్రినాయుడు, అందె లక్ష్మణ్‌రావు, గోరుకంటి విఠల్, బండమీదది మల్లేష్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, రామసుబ్బరెడ్డి, సందీప్, సుమనలిని, బొడ్డు శ్రీధర్, తిరుపతి, మహేందర్, కుంభగల్ల ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కౌలస్ కోటను సందర్శించిన కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ






**జుక్కల్ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని కౌలాస్ కోట అందాలు,కట్టడాలు అద్భుతంగా ఉన్నాయని కామారెడ్డి జిల్లా ఎస్పి సింధు శర్మ అన్నారు.ఎస్పీ ఆదివారం కౌలాస్ కోటను సందర్శించారు.కోటలో మూడు గంటల పాటు తిరిగి పురాతన నిర్మాణాలు,మందిరాలను,కట్టడాలను పరిశీంచారు.అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన కౌలాస్ కోట చారిత్రక వివరాలు,కౌలాస్ గ్రామ చరిత్రను అక్కడి సినియర్ జర్నలిస్టు బోడ సాయిలు ఎస్పి సింధు శర్మకి వివరించారు.కౌలాస్ కోటలో మూడు గంటల పాటు ఎస్పీ సింధు శర్మ కలియ తిరిగి తొమ్మిది గజాల ఫిరంగి,హనుమాన్ మందిరం,రామాలయం,సరస్వతి మాత,వెంకటేశ్వరా మందిరం,పట్టే మంచం,తామర కొలను,మల్లికా బురుజు,ఆయుధ గారాలు,ధన్యగా రాలు,కంధకాలు,తదితర వాటిని పరిశీలించారు.కోట వెలుపల ఉన్న అష్ట భుజ మాత మందిరాన్ని సందర్శించి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ లు,బాన్సువాడ, ఎల్లారెడ్డి డిఎస్పి లు,బిచ్కుంద సీఐతో పాటు కౌలాస్ గ్రామ నాయకులు అనిత సింగ్,పాకాల వెంకటి,చిన్న హన్మగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు




# తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం యువజన సంఘం ప్రచార కార్యదర్శిగా కోట సాయికుమార్ నియామకం



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం యువజన సంఘం ప్రచార కార్యదర్శిగా కోట సాయికుమార్ నియమితులైయ్యారు. కార్వాన్ నేటితరం ప్రతినిధి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావస్త్రశంలో ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. వచ్చే నెల 17వ తేదీన అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తేదీన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన కార్వాన్ నుంచి తెలంగాణ అఖిల భారత పద్మశాలి సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పద్మశాలి ముద్దబిడ్డ పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.




## మానవ సేవే మాధవ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు అల్పాహారం అందజేత

**గండిపేట్(క్రైం మిర్రర్):** పేద ప్రజలకు సేవలు అందించడంలో మానవ సేవే మాధవ సేవా సంస్థ అహర్నిశలు పని చేస్తుందని చైర్మన్ ఏర్వకుమారస్వామి, రమేష్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆరాంఘర్‌లోని పేదలకు అల్పాహారం అందజేశారు. జ్యోతి, మంజుల, అనిత, సునీతశశర్మ, దినేష్‌రెడ్డిల దాతల సహకారంతో పేదలకు చేయూతనందించారు. సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ మావన సేవే మాధవ సేవలో భాగస్వామ్యం అయినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ద్వారా పేద విద్యార్థులకు విద్యా, వైద్య శిభిరాలను నిర్వహణ వంటి కార్యక్రమాలు జరుపుతున్నామన్నారు. మేము చేస్తున్నం మీరు చేయ్యండి అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి జగదీష్, గొంత్యాల శ్రీనివాస్, దినేష్‌రెడ్డి, గౌరీ ప్రేమదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు తమ ఆరోగ్యాలపై శ్రద్ద వహించాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి**



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రస్తుత యంత్రీక జీవనంలో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శివరాంపల్లిలోని ప్రజాభవన్‌లో జనతా హృదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అత్యిథిగా హజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. డాక్టర్లు హనుమాంత్‌రెడ్డి, ఎం.మేథీనీరెడ్డిలు వైద్య బృందంతో కలిసి వైద్య సేవలు నిర్వహించారు. తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య శిభిరంలో పేదలకు ఉచితంగా వివిధ సేవలను పేద ప్రజలకు ఉచితంగా నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. పేదలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరం కలిసికట్టుగా ఉంటూ వాసవి మాత దేవాలయాన్ని నిర్మించుకుందాం

**గండిపేట్(క్రైం మిర్రర్):** దేవాలయాల అభివృద్ధికి అందరు కలిసికట్టుగా ఉండాలని వాసవి మాత దేవాలయ కమిటి సభ్యులు వెల్లడించారు. మణికొండలో వాసవి మాత అమ్మవారి గుడి నిర్మాణం కోసం వివిధ ఆర్యవైశ్య సంఘాలు సంఘటితంగా జేఏసీగా ఏర్పడి మొట్టమొదటిసారి కోర్ కమిటీ మీటింగ్‌ను ఎర్రం శ్రీనివాస్, బొడ్డు శ్రీధర్‌ల అధ్యక్షతన నిర్వహించారు. కమిటీ నిర్ణయం మేరకు మణికొండలో వివిధ రాజకీయ పక్షాలను కలిపి వాసవి మాత గుడి కోసం మణికంలో స్థలం కేటాయించాలని విన్నవించాలని నిర్ణయించారన్నారు. ఈ సమావేశంలో సముద్రాల రమేష్, శ్రీహరి, బద్రీనాథ్, నాగరాజు, రత్నం, ప్రవీణ్, సాయిరాం, సురేష్, కృష్ణ, శివ, ప్రసాద్, వేణు, శ్రవంతి, సమంత, లాస్య, రక్షిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.








## చౌటుప్పల్ లో బండి సంజయ్ కి ఘనస్వాగతం

**చౌటుప్పల్ ఫిబ్రవరి 09, క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ, రూరల్ శాఖ తరపున వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉపాధ్యాయ - అధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి నామినేషన్ సందర్భంగా నల్లగొండకు వెళ్ళుచున్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డికి, చౌటుప్పల్ మున్సిపాలిటీ లో స్థానిక భాజపా నాయకులు ఘన స్వాగతం పలికారు. భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెంకు చెందిన పర్ని సంతోష్ రెడ్డి తో పాటు కొందరు బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో భాజపా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, ఆలే చిరంజీవి, గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, కడారి ఐలయ్య యాదవ్, చినుకని మల్లేష్ యాదవ్, రాధారపు సత్తయ్య, దిండు భాస్కర్, పబ్బు వంశీ, రంగయ్య, దామోదర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయండి..!

**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ ఇందిరా పార్క్ వద్ద ధర్నా**

**డివైఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోదాసు నరేష్**



చౌటుప్పల్ ఫిబ్రవరి 09, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ ఇందిరా పార్క్ వద్ద ధర్నా ను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోదాసు నరేష్, ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ వలన పేదలకు ఒరిగింది ఏమి లేదని అన్నారు. కాకులను కొట్టి గద్దలకు వేసే విధంగా 2025-26 బడ్జెట్ ఉందని ఎద్దేవ చేశారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ విధానాలను నిరసిస్తూ ఈ నెల 10న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా లో నిరుద్యోగులు, రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి



**తుంగతుర్తి క్రైమ్ మిర్రర్:** తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామంలో తాటిచెట్టుపై నుంచి కింద పడి గీత కార్మికుడు మృతిచెందిన ఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చింతకుంట్ల యాకయ్య (45) రోజూలాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారి పడి అక్కడికక్కడే మృతిచెందాడు. యాకయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. నిరుపేద కుటుంబమైన వృత్తి కాని వృత్తి అయిన గీత వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న మాదిగ కుటుంబానికి చెందిన యాకయ్యకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జనతా హృదయాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం





**గండిపేట్(క్రైం మిర్రర్):** శివరాంపల్లి ప్రజా పోదుపు సంఘం ఆధ్వర్యంలో జనతా హృదయాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు రెండు వేల పైచిలుకు మంది వివిధ రకాల టెస్టులు నిర్వహించుకోని వైద్య సహాయం పొందారు. అదే విధంగా జనతా హృదయాలయ ఫౌండేషన్ వారు కేర్ ఆసుపత్రి బంజారాహిల్స్ సౌజన్యంతో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఉచిత సిపిఆర్ ట్రైనింగ్ శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్లు, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చనజయప్రకాష్, మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, అత్తాపూర్ కార్పొరేటర్ సంగీతగౌరీశంకర్, పొదుపు సంఘం అధ్యక్షుల మల్లెల శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.యాదిరెడ్డి, సాగర్, ప్రతాప్‌రెడ్డి, చంద్రమోహన్, గుమ్మడి రామచంద్రరెడ్డి, పడమటి శ్రీధర్‌రెడ్డి, పొదుపు సంఘం ఉపాధ్యక్షులు పి.మధుసూధన్, కార్యదర్శి ఎం.ప్రభాకర్‌రెడ్డి, పి.రామకృష్ణారెడ్డి, ఎస్..వెంకట్‌రెడ్డి, హరికిషన్, జి.రణధీర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, శివకుమార్, ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ మల్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, డాక్టర్ మతినిరెడ్డి, కేర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాముల వారి దేవాలయ నిర్మాణపు పనులను పరిశీలించిన కిసాన్ సెల్ మాజీ అధ్యక్షుడు కుంభం కృష్ణారెడ్డి

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలోని దేవాలయాలను అభివృద్ధి పరచుటలో భాగంగా శ్రీ రాముల వారి దేవాలయ నిర్మాణపు పనులను కిసాన్ సెల్ మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంభం కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణ అభివృద్ధికి అవసరమైన చర్యలు ఏ విధంగా తీసుకుంటున్నారని భక్తులతో చర్చించి అందుకు తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని అంగడి బజారులో శ్రీ రాధా రుక్మిణి సమేత వేణు గోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వేణు గోపాల స్వామి దేవాలయంలో శ్రీ వేణు గోపాల స్వామి కళ్యాణోత్సవం రాత్రి జరుగు కార్యక్రమానికి భక్త జనులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మార్కండేయ దేవాలయ4 కమిటీ చైర్మన్ కోట రఘునందన్, కర్నాటి పరంధాములు, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాంపల్లి హనుమంతు, గుర్రం వెంకటేశ్వర్లు, గాలెంక గురుపాదం, కాంసెట్టి యాదయ్య తదితరులు పాల్గొన్నారు



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 10-2-2025



# సీఎం తరువాత కల్వకుర్తి రోడ్లకు మహర్దశ



## ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం

## పైలెట్ ప్రాజెక్టుగా కల్వకుర్తి రూరల్ రోడ్లు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలోనే రోడ్లను ఆధునికరించేందుకు పైలెట్ ప్రాంతంగా కల్వకుర్తి ప్రాంతాన్ని ఎంపిక చేయడం జరిగిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలో గల ఏడు మండలాలలో 79 రోడ్లు 296.14 కిలోమీటర్ల మరమ్మత్తులకు అనుమతులు రావడం జరిగిందని, నూతనంగా నియోజకవర్గ కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లే రహదారులను మరమ్మత్తులు చేసేందుకు గాను, పైలెట్ ప్రాజెక్టుగా కల్వకుర్తి ప్రాంతాన్ని ఎంపిక చేయడంతో సీఎం చొరవతో కల్వకుర్తి ప్రాంతానికి రోడ్ల మహర్దశ కలిగిందని ఎమ్మెల్యే తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో ఎంపికైన రోడ్లు 15 సంవత్సరాల కాలంలో ఎలాంటి మరమ్మత్తులు జరిగిన ఏజెన్సీ నిర్వాహకుల బాధ్యత ఉంటుందని ఇలాంటి ఒప్పందాలు దేశంలోనే మొదటగా తెలంగాణ రాష్ట్రంలో కల్వకుర్తి ప్రాంతానికి దక్కిందని ఎమ్మెల్యే అన్నారు. ఆమనగల్ మండలంలో 11 రోడ్లు 30 కిలోమీటర్లు, కడ్తల్ మండలంలో 15 రోడ్లు 36.57 కిలోమీటర్లు, మాడుగుల్ 14 రోడ్లు 59.95 కిలోమీటర్లు, తలకొండపల్లి 14 రోడ్లు 52.73 కిలోమీటర్లు, చారగొండ నాలుగు రోడ్లు 21.20, కల్వకుర్తి 9 రోడ్లు 40 కిలోమీటర్లు, 12 రోజులు 55.70 కిలోమీటర్లు, మొత్తం 79 రోడ్లు 296. 14 కిలోమీటర్ల రోడ్ల ఆధునీకరణకు త్వరలోనే టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు.

ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని ఎమ్మెల్యే కొనియాడారు. బిఆర్ఎస్ పాలనలో లక్ష రుణమాఫీ చేస్తామని చేయలేదని 10 సంవత్సరాలలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో అన్నిటిని అమలు చేస్తూ ప్రజల మనలను పొందుతుందని, ప్రతిపక్ష నాయకులు ఉనికి కోసమే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తుందని అర్హులైన రైతులకు రుణమాఫీ కూడా చేసిందని దానిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష నాయకులు రైతు దీక్షలు చేపడుతున్నారని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, పంచాయతీరాజ్ డిఇ బసవలింగం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, సురేందర్ రెడ్డి, హనుమ నాయక్ తదితరులు ఉన్నారు.

# వివిధ గ్రామాలలో అక్రమ మద్యం పట్టివేత: కేసు నమోదు : సిఐ మన్మథ కుమార్

చౌటుప్పల్ ఫిబ్రవరి 09, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మండలంలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన పిట్టల నరసింహ, క్వార్టర్ సీసాలు కలిగియుండి వచ్చి పోయే వారికి అధిక మొత్తంలో అమ్ముచూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నట్టుగా పోలీసు వారికి నమ్మదగిన సమాచారం రాగా పోలీసులు తనిఖీ చేసి అతని వద్ద నుండి సుమారు 5000 రూపాయలు విలువ గలిగిన మద్యం బాటిలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అదేవిధంగా అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన తొర్పునూరి లింగయ్య, ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మద్యం బాటిలను కలిగి ఉన్నాడని, వచ్చి పోయే వారికి అధిక లాభానికి విక్రయిస్తూ అక్రమ లాభార్జన కు పాల్పడుతున్నట్లుగా నమ్మదగిన సమాచారం రాగా పోలీసు వారు అతని వద్ద ఉన్న సుమారు 8 లీటర్ల క్వార్టర్ సీసాల మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని, మీ చుట్టు పక్కన ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తే 8712662744, 8712662481 నెంబర్ల కు సమాచారం అందించాలని సిఐ మన్మథ కుమార్ తెలిపారు.



# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి: రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్

చౌటుప్పల్ ఫిబ్రవరి 09, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని చౌటుప్పల్ మండలం చింతలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్ లు పిలుపునిచ్చారు. ఆదివారం చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్, పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించామని తెలిపారు . కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేసి, రాబోయే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జువ్వి రఘుపతి, మాజీ సర్పంచ్ ఆవుల రేణుక గణేష్, వార్డు సభ్యులు బొమ్మకంటి దీపికా కిషోర్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఎర్రం శ్రీనివాస్, నాయకులు జువ్వి నిర్మల, బొమ్మకంటి జానయ్య, కిరణ్ కుమార్, చిరగొని జంగయ్య, ధనరాజ్ శంకర్, జువ్వి యాదయ్య, కరుణాకర్, అశోక్, సుర్కంటి బక్కయ్య, బొమ్మకంటి సుందరయ్య, ఎర్నా%శీ% వెంకటేష్, జువ్వి దేవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చిరుగోని శంకర్ యాదవ్, బొమ్మ కంటి నరేష్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి రావుల స్వామి ఆహ్వానించారు.



# శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

## శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ మయూరి రెడ్డి

## కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి

చౌటుప్పల్ ఫిబ్రవరి 09, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో వీడ్కోలు పార్టీ ఆదివారం స్థానిక జయశ్రీ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ మయూరి రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ గాయత్రి విద్యాసంస్థలు గత పది సంవత్సరాలుగా మంచి విద్యను అందించామని ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం డాక్టర్లు గా, ఇంజనీర్లు గా, వివిధ రకాల సేవలు సమాజంలో అందిస్తున్నారని, రాబోయే సంవత్సరాలలో డిజిటల్ విద్యను అందిస్తామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతూనే ఉద్యోగాన్వేషన్లో ఉండాలన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కలిగిన విద్యను అభ్యసించినట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని, రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఇంజినీరింగ్, అగ్రికల్చరల్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ అండ్ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నందు మంచి ఫలితాలను సాధించాలని జీవితంలో మంచిగా స్థిరపడాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో పాల్గొని, విద్యార్థుల స్కాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ మయూరి రెడ్డి, ప్రిన్సిపల్, కళాశాల యజమాన్యం, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.













# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి: చింతల సాయిలు

### ఖైతపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు: ముద్దం చింటు యాదవ్

చౌటుప్పల్ ఫిబ్రవరి 09, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మండలం ఖైతపురం గ్రామంలో త్వరలో రాబోయే స్థానిక సంస్థల సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపీటీసీ, ఎన్నికల సన్నాహక సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం చింటు యాదవ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ నుండి ఇంచార్జిగా నియమితులైన చింతల సాయిలు, మాజీ ఎంపీటీసీ గోపి సుధాకర్, మాజీ సర్పంచ్ గుడ్డేటి యాదయ్య లు పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పథకం, గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్ లు, త్వరలో రాబోయే వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్స్ ఇంకా అనేక పథకాలు గురించి ప్రతి ఓటర్ కు వివరంగా చెప్పి ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వేసే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ అభ్యర్థిని ఎన్నికలలో నిలబెట్టిన ఆ అభ్యర్థిని మనం గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాండగట్ల వెంకటరెడ్డి, మాజీ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తగరం నాగరాజు, గోపి మహేష్, ముద్ధం పర్వతాలు, ఫక్కీర్ రాంరెడ్డి, కందగట్ల నర్సిరెడ్డి, వెల్మ మధుసూదన్ రెడ్డి, గోపి మురళీ, గోపనబోయిన రాములు, తగరం నరహరి, గోపి శ్రీశైలం, ఫక్కీర్ అంజిరెడ్డి, ముద్దం మల్లేష్, తగరం వెంకటేశ్, గుడ్డేటి యాదగిరి, కొల్కులపల్లి ప్రవీణ్, కొమ్ము నరేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి




గండిపేట్(క్రైం మిర్రర్): బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నుంచి దాదాపు 200 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎకస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకుల తోటి విసుగు చెంది 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నిసార్లు గెలిచిన గానీ బస్తీలలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోతున్నారని పార్టీ మారడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెంకటేష్, రాముయాదవ్, రఘుయాదవ్, సోమ శ్రీనివాస్, అరుణ్‌ముదిరాజ్, డి.రమేష్, అరుణ్ ముదిరాజ్,కొంపల్లి జగదీష్ నేత, భాస్కర్ నేత, ఈశ్వర్ నేత, వై వెంకటేష్, ఎం రాజు, మంచర్ల చిరంజీవి, సురేష్‌ముదిరాజ్, గంజి రాజు, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

# శివ దీక్ష ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజలో పాల్గొన్న బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

చౌటుప్పల్ ఫిబ్రవరి 09, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులోని నూతన శివాలయం లో శివ దీక్ష ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని మహాశివ లింగానికి అభిషేకం చేసి మహా పడిపూజ జ్యోతి ని తన చేతుల మీదుగా వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివ స్వాములు, బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ కి శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
స్పోర్ట్స్
6
సోమవారం
10-2-2025

# రోహిట్ ధమాకా




## కెప్టెన్ ఇన్నింగ్స్‌తో భారత్‌కు అలవోక విజయం

## రాణించిన గిల్, జడేజా

## సిరీస్ టీమ్ఇండియా కైవసం

## డకెట్, రూట్ పోరాటం వృథా

కటక్ : టీమ్ఇండియా సారథి రోహిత్ శర్మ (90 బంతుల్లో 119, 12 ఫోర్లు, 7 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో ఇంగ్లండ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే భారత్ 2-0తో కైవసం చేసుకుంది. కటక్‌లోని బారాబతి స్టేడియం వేదికగా ఇంగ్లీష్ జట్టుతో జరిగిన రెండో వన్డేలో భారత్.. 4 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. రోహిత్‌తో పాటు శుభ్‌మన్ గిల్ (52 బంతుల్లో 60, 9 ఫోర్లు, 1 సిక్సర్), శ్రేయస్ అయ్యర్ (47 బంతుల్లో 44, 3 ఫోర్లు, 1 సిక్స్) మెరవడంతో ఇంగ్లండ్ నిర్దేశించిన 305 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్.. మరో 33 బంతులు మిగిలుండగానే ఛేదించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లీష్ జట్టు తరపున జో రూట్ (72 బంతుల్లో 69, 6 ఫోర్లు), బెన్ డకెట్ (56 బంతుల్లో 65, 10 ఫోర్లు), లివింగ్‌స్టన్ (32 బంతుల్లో 41, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. రవీంద్ర జడేజా (3/35) బట్లర్ సేనను మరోసారి తన స్పిన్‌తో కట్టడి చేశాడు. రోహిత్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.




**సంక్షిప్త స్కోర్లు**

**ఇంగ్లండ్:** 49.5 ఓవర్లలో 304 ఆలౌట్ (రూట్ 69, డకెట్ 65, జడేజా 3/35, హార్దిక్ 1/53)బీ

**భారత్:** 44.3 ఓవర్లలో 308/6 (రోహిత్ 119, గిల్ 60, ఓవర్టన్ 2/27, లివింగ్‌స్టన్ 1/29)

**అయ్యర్ తోడుగా..**

గిల్, కోహ్లీ ఔట్ అయినా రోహిత్ దూకుడు తగ్గలేదు. అప్పటికే 80లలోకి వచ్చిన అతడికి శ్రేయస్ తోడవంతో భారత్ గెలుపు దిశగా మరింత వేగంగా దూసుకెళ్లింది. వుడ్ 23వ ఓవర్లో లాంగాన్ మీదుగా భారీ సిక్సర్ బాది 90లలోకి చేరిన హిట్‌మ్యాన్.. రషీద్ 26 ఓవర్లో రెండో బంతిని ముందుకొచ్చి లాంగాఫ్‌లో సిక్సర్‌గా మలిచి తన కెరీర్‌లో 32వ శతకాన్ని నమోదుచేశాడు. 76 బంతుల్లోనే అతడి శతకం పూర్తయింది. గత వన్డేలో దూకుడుగా ఆడిన అయ్యర్.. కటక్‌లోనూ అదే జోరు కనబరిచాడు. వుడ్ 29 ఓవర్లో 4, 4, 6 బాదాడు. లివింగ్‌స్టన్ 30వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి షార్ట్ మిడ్‌వికెట్ వద్ద రషీద్ క్యాచ్ అందుకోవడంతో రోహిత్ అద్భుత ఇన్నింగ్స్ ముగిసింది. నాలుగో వికెట్‌కు రోహిత్, అయ్యర్ 70 పరుగులు జోడించారు. రోహిత్ నిష్క్రమించేటప్పటికే భారత్ విజయం దాదాపుగా ఖరారైంది. అయ్యర్ దురదృష్టవశాత్తూ రనౌట్‌గా వెనుదిరిగాడు. కెఎల్ రాహుల్ (10), హర్దిక్ (10) నిరాశపరిచినా అక్షర్ పటేల్ (41 నాటౌట్), జడేజా (11 నాటౌట్) లాంఛనాన్ని పూర్తిచేశాడు.

**రాణించిన టాపార్డర్**

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ టాపార్డర్ అదరగొట్టడంతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది. ఓపెనింగ్ ద్వయం డకెట్, సాల్ట్ (26) ఆరంభం నుంచే భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా డకెట్ అయితే బౌండరీలతో రెచ్చిపోయాడు. హర్షిత్, షమీ, హార్దిక్ బౌలింగ్‌లో ఓవర్‌కు రెండు ఫోర్లకు తక్కువ కాకుండా బాదాడు. డకెట్ దూకుడుతో షమీ (1/66), రాణా (1/62), పాండ్యా (1/53) భారీగా పరుగులిచ్చుకున్నారు. అయితే కెరీర్‌లో తొలి వన్డే ఆడుతున్న వరుణ్ చక్రవర్తి.. 11వ ఓవర్లో సాల్ట్‌ను ఔట్ చేసి భారత్‌కు తొలి బ్రేక్‌నిచ్చాడు. ఇదే ఓవర్లో బౌండరీతో అర్ధ సెంచరీ పూర్తిచేసి ప్రమాకరంగా మారిన డకెట్‌ను 16వ ఓవర్‌లో జడేజా ఔట్ చేయడంతో రోహిత్ సేన ఊపిరి పీల్చుకుంది. స్పిన్నర్ల రంగప్రవేశంతో ఇంగ్లండ్ స్కోరు వేగం కూడా కాస్త నెమ్మదించింది. డకెట్ నిష్క్రమించినా రూట్, బ్రూక్ (31) కలిసి మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించారు. బ్రూక్‌ను రాణా బోల్తా కొట్టించాడు. అప్పటికే క్రీజులో కుదురుకున్న రూట్.. కెప్టెన్ జోస్ బట్లర్ (34) తో కలిసి ఇంగ్లండ్‌ను భారీ స్కోరు దిశగా నడిపించాడు. బట్లర్‌ను హార్దిక్ వెనక్కిపంపగా అర్ధ సెంచరీ తర్వాత రూట్ మరోసారి జడ్డూ మాయకు బలవడంతో ఇంగ్లండ్ ఆశలు ఆవిరయ్యాయి. ఆఖర్లో లివింగ్‌స్టన్ మెరుపులతో ఆ జట్టు 300 పరుగుల మార్కును దాటింది.

**హిట్‌మ్యాన్ షో**

ఇటీవల కాలంలో పేలవ ఫామ్‌తో సతమతమవుతూ ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ ముందు తీవ్ర ఒత్తిడిలో ఉన్న రోహిత్.. క్రీజులో కుదురుకుంటే తాను ఎంత ప్రమాదకర బ్యాటరో మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. ఛేదనలో ఒత్తిడి ఉన్నా కటక్‌లో హిట్‌మ్యాన్ తనదైన ఆటతీరుతో అభిమానులను అలరించాడు. ఇంగ్లండ్ అగ్రశ్రేణి బౌలర్లను క్లబ్ బౌలర్లుగా మార్చుతూ కటక్‌లో ఇంగ్లీష్ బౌలర్లతో కథాకళి ఆడించాడు. అట్కిన్సన్ వేసిన రెండో ఓవర్లో 4, 6తో పరుగుల వేటను మొదలుపెట్టిన అతడి దూకుడు ఇన్నింగ్స్ ఆసాంతం కొనసాగింది. సకిబ్ మూడో ఓవర్లో రెండో బంతిని కవర్స్ మీదుగా సిక్సర్ కొట్టిన కెప్టెన్.. అతడే వేసిన 5వ ఓవర్లో లాంగాఫ్ మీదుగా మరో భారీ షాట్ బాదాడు. భారత ఇన్నింగ్స్ ఏడో ఓవర్‌లో స్టేడియంలోని ఫ్లడ్‌లైట్లు మొరాయిండచంతో కాసేపు ఆటకు అంతరాయం ఏర్పడింది. కానీ ఇదేమీ రోహిత్ ఏకాగ్రతను దెబ్బతీయలేదు. ఆ తర్వాత అతడి పరుగుల వేట మరింత పెరిగింది. వుడ్ బౌలింగ్‌లో లాంగాన్ మీదుగా సిక్సర్ బాదిన అతడు.. రషీద్ 9వ ఓవర్ల రెండు బౌండరీలతో 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తిచేశాడు. మరో ఎండ్‌లో గిల్ కూడా నాయకుడి అండతో రెచ్చిపోయాడు. రషీద్ ఓవర్లో స్లాగ్ స్వీప్‌తో సిక్సర్ కొట్టిన ఈ పంజాబ్ కుర్రాడు అతడే వేసిన 15వ ఓవర్లో రెండు బౌండరీలతో తన కెరీర్‌లో 15వ అర్ధ శతకాన్ని సాధించాడు. వీళ్లిద్దరి దూకుడుతో 16 ఓవర్లకే భారత స్కోరు వికెట్ నష్టపోకుండా 127 పరుగులుగా నమోదైంది. అయితే బౌలింగ్ మార్పుగా వచ్చిన ఓవర్టన్.. గిల్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో 136 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత వచ్చిన కోహ్లీ (5) సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరాడు.



## యూపీ వారియర్స్ సారథిగా దీప్తి

లక్నో: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025 లో యూపీ వారియర్స్ కొత్త కెప్టెన్ సారథ్యంలో బరిలోకి దిగనుంది. భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఆ జట్టుకు సారథిగా వ్యవహరించనుంది. రెగ్యులర్ కెప్టెన్ అలీస్సా హీలి కాలిగాయంతో సీజన్ మొత్తానికీ దూరమైన నేపథ్యంలో వారియర్స్ యాజమన్యం.. దీప్తికి ఆ బాధ్యతలు అప్పగించింది.

## గుకేశ్ ఓటమి



హాంబర్గ్ : ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లో భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్.. అమెరికా ఆటగాడు ఫాబియానో కరువానాతో జరిగిన తొలి క్వార్టర్స్‌లో ఓటమిపాలయ్యాడు. 40 ఎత్తుల్లో ముగిసిన ఈ పోరులో కరువానాదే పైచేయి అయింది. ఆట ఆరంభంలోనే ఆధిక్యం సాధించినప్పటికీ గుకేశ్ దానిని చివరిదాకా నిలుపుకోలేకపోయాడు. సోమవారం ఈ ఇద్దరి మధ్య రెండో క్వార్టర్స్ మ్యాచ్ జరుగుతుంది.

## అంకిత్ శతకం



కోల్‌కతా : ముంబైతో ఈడెన్ గార్డెన్‌లో జరుగుతున్న రంజీ ట్రోఫీ క్వార్టర్స్ పోరులో హర్యానా కెప్టెన్ అంకిత్ కుమార్ (136) శతకంతో మెరిశాడు. అంకిత్‌కు తోడు యశ్‌వర్ధన్ (36), లక్ష్య (34) రాణించడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి హర్యానా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 263/5 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు ఇంకా 52 పరుగులు వెనుకబడి ఉంది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ముంబై.. కొటియాన్ (97), ములాని (91) పోరాటంతో 315 పరుగులకు ఆలౌట్ అయింది. తమిళనాడు, విదర్భ మధ్య నాగ్‌పూర్‌లో జరుగుతున్న మరో క్వార్టర్స్ మ్యాచ్‌లో తమిళనాడు కష్టాల్లో చిక్కుకుంది. రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన ఆ జట్టు.. ఆట ముగిసే సమయానికి 159/6 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో తమిళనాడు ఇంకా 194 పరుగులు వెనుకంజలో ఉంది. విదర్భ బౌలర్ ఆదిత్య థాక్రే (4/18) ధాటికి తమిళనాడు టాపార్డర్ కుప్పకూలింది.

## ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు పాక్‌కు భారీ షాక్..



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు ముందు పాకిస్తాన్‌ను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే ఇప్పటికే యువ సంచలనం సైమ్ అయూబ్ సేవలను కోల్పోయిన పాకిస్తాన్‌కు మరో భారీ షాక్ తగిలే సూచనలు కన్పిస్తున్నాయి. ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో పాక్ స్టార్ పేసర్ హరీస్ రవూఫ్ గాయపడ్డాడు. అతడి చీలమండకు గాయమైంది.దీంతో మ్యాచ్ మధ్యలోనే రవూఫ్ మైదానాన్ని వీడాడు. అయితే అతడి గాయం తీవ్రతపై పీసీబీ మాత్రం ఇప్పటివరకు ఎటువంటి అప్‌డేట్ ఇవ్వలేదు. ఈ మ్యాచ్‌లో గాయపడకముందు రవూఫ్ తన స్పెల్‌లో కేవలం 23 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక్క వికెట్ పడగొట్టాడు. కివీస్ స్టార్ ప్లేయర్ టామ్ లాథమ్‌ను రవూఫ్ పెవిలియన్‌కు పంపాడు. ఒకవేళ ఛాంపియన్స్ ట్రోఫీకి రవూఫ్ దూరమైతే పాక్‌కు గట్టి ఎదురుదెబ్బ అనే చెప్పాలి.ఎందుకంటే ఈ మెగా టోర్నీ జట్టులో నాణ్యమైన స్పిన్నర్ లేకపోవడంతో పాకిస్థాన్ పేస్ త్రయం షాహీన్ అఫ్రిది, హరీస్ రవూఫ్, నసీం షాపై ఆశలు పెట్టుకుంది. ఇప్పుడు రవూఫ్ గాయం బారిన పడడం పాక్ జట్టు మెనెజ్‌మెంట్‌ను ఆందోళనకు గురిచేస్తోంది.కాగా ఫిబ్రవరి 12 వరకు ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గోనే దేశాలు తమ జట్లలో మార్పులు చేసుకునే అవకాశముంది. ఈ క్రమంలో పాక్ జట్టులో కూడా మార్పులు చేసే ఛాన్స్ ఉందని పీసీబీ చైర్మెన్ మొహ్సిన్ నఖ్వీ హింట్ ఇచ్చారు. కాగా ఈ మెగా టోర్నీకి ఎంపిక చేసిన పాక్ జట్టుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎందకంటే ఏడాదికి పైగా జాతీయ జట్టుకు దూరంగా ఉన్న ఫహీమ్ అష్రఫ్ ఖుష్దిల్ షాలను ఎంపిక చేయడం వివాదానికి తావిచ్చింది. పీసీబీ సెలక్షన్ కమిటీపై మాజీలు విమర్శలు వర్షం కురిపిస్తున్నారు.



## సింధుకు గాయం

### 'ఆసియా' బ్యాడ్మింటన్ నుంచి అవుట్

న్యూఢిల్లీ: మరో రెండు రోజుల్లో ఆసియా మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప జరగనున్న నేపథ్యంలో..భారత జట్టుకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. కండర గాయంతో స్టార్ షట్లర్ పీవీ సింధు ఈ టోర్నీ నుంచి వైదొలగింది. చైనాలోని క్వింగ్‌డావోలో ఈనెల 11 నుంచి 16 వరకు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ జరగనుంది. ఇందుకోసం భారత జట్టు ప్రస్తుతం గువాహటిలో శిబిరంలో పాల్గొంటోంది. 'శిబిరంలో శిక్షణ సందర్భంగా ఈనెల 4న గాయం అయ్యింది. కోలుకొనేందుకు.. ముందుగా అంచనా వేసిన సమయంకంటే ఎక్కువ పట్టనుందని ఎంఆర్ఐ స్కాన్ తర్వాత తెలిసింది. దాంతో ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిపలో పాల్గొనలేక పోతున్నందుకు ఎంతో విచారంగా ఉంది' అని 29 ఏళ్ల సింధు ఆదివారం ఎక్స్‌లో వెల్లడించింది

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.